క్లుప్తంగా

చెక్కుల పంపిణీ



నెల్లికుదురు: నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.4.69 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, సర్పంచ్ భీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కురవి: ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న పేదలకు జీఓ 58, 59 ప్రకారం ప్రభుత్వం కల్పించిన భూముల క్రమబద్ధీకరణ గడువు ఈనెల 30వ తేదీతో ముగుస్తుందని, వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఇమ్మానియేల్ శుక్రవారం పేర్కొన్నారు.

ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభం

గార్ల: గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో నూతన ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటును శుక్రవారం సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేష్‌కు టెక్నీషియన్లు ట్రయల్ రన్ చేసి చూపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడారు. సీహెచ్‌సీలో ఎల్లవేళలా రోగులకు ఆక్సిజన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్‌జావత్, మహిరాజ్, హనుమంతరావు, పాల్గొన్నారు.

మహిళకు పాముకాటు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని గాయత్రి గుట్ట వెనుకాల ప్రాంతంలో నివాసం ఉండే జాటోత్ వసంత శుక్రవారం పాము కాటుకు గురి కాగా గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాల జాతర

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల శివారు లచ్చాతండాలో శ్రీరాజమాత సమేత శ్రీవేంకటేశ్వరస్వామి(రాంసింగ్ బాబా) బ్రహ్మోత్సవాల జాతరకు శుక్రవారం పలు ప్రాంతాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సమీపంలోనే దుకాణాలను ఏర్పాటు చేయడంతో పాటు లింబ్యాతండా, గొల్లచర్ల మార్గంలోనూ బెల్టు దుకాణాలను ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు జరిపారు.

తప్పడు ప్రచారాలు మానుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: మానుకోట బీజేపీ నాయకులపై తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మాటాడారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఉపసర్పంచ్ రమేష్ గుప్త, ఉపాధ్యక్షులు సుధీర్, నితిన్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్రబాబు, పాల్గొన్నారు.


హక్కుల కోసం ఉద్యమించాలి

గార్ల: హక్కుల సాధన కోసం ఆదివాసీలు ఉద్యమించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుగ్గి కృష్ణ కోరారు. శుక్రవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. మే 5, 6 తేదీలలో భద్రాచలంలో నిర్వహించే సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సదస్సులో రాష్ట్ర నాయకులు సోమయ్య, కృష్ణారెడ్డి, రామారావు, వెంకటేష్, రాంబాబు పాల్గొన్నారు.

వెంటనే తూకాలు చేపట్టాలి

దంతాలపల్లి: కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం తూకాలు జరిపి రైతులను అకాల వర్షాల నుంచి ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తొర్రూరు డివిజన్ సీనియర్ నాయకుడు ఊడుగుల రాములు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య, నాయకులు పాల్గొన్నారు.

వీఓఏల భిక్షాటన



వీఓఏలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలని వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శుక్రవారం వీఓఏలు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు.

– నెహ్రూసెంటర్/గార్ల/గూడూరు/గంగారం /నెల్లికుదురు/బయ్యారం /దంతాలపల్లి

విధులు బహిష్కరించి నిరసన

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో విధులు బహిష్కరించి శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసేంత వరకు సమ్మె విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



గూడూరు సమ్మె చేపట్టిన జేపీఎస్‌లు



గార్ల ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



మహబూబాబాద్ రూరల్‌లో..



పెద్దవంగరలో..



మరిపెడలో..



డోర్నకల్‌లో..



కురవి: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో..



దంతాలపల్లిలో..



చిన్నగూడూరు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



కేసముద్రంలో..

ఎకరాకు రూ.30వేల పరిహారం ఇవ్వాలి

గూడూరు: రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలతోపాటు వడగళ్ల వానలకు చేతికి వచ్చిన పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం సర్వే చేపట్టి ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కే కాక, అధికారం కట్టబెట్టిన ప్రజలకు సీఎం కేసీఆర్ 9 ఏళ్లుగా నమ్మకద్రోహం చేస్తున్నాడని ఆరోపించారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని రూ.5లక్షల కోట్ల అప్పులపాలు చేసి, ఆయన కుటుంబ సభ్యులకు మాత్రం దోచిపెడుతున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ పాలనకు స్వస్తి పలికి, కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నూనావత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, ఎంపీటీసీ వేం వాసుదేవరెడ్డి, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బలరాంనాయక్

ద్విచక్ర వాహనాల స్వాధీనం

డోర్నకల్: మండలంలోని పలు గ్రామాల నుంచి ఏడు ద్విచక్రవాహనాలను ఖమ్మం జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొద్దిరోజుల క్రితం ఖమ్మం పోలీసులు ద్విచక్ర వాహనాలను చోరీ చేసే వ్యక్తిను అదుపులోకి తీసుకుని విచారణ జరపగా మండలంలోని పలు గ్రామాల్లో చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను విక్రయించినట్లు ఒప్పుకున్నాడు. శుక్రవారం ఖమ్మం పోలీసులు పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి దాన్యాతండాలో రెండు, టేకులతండాలో రెండు, రామకుంట తండాలో మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఏడు వాహనాలు ఏపీ రిజిస్ట్రేషన్‌తో ఉన్న స్ప్లెండర్ వాహనాలే కావడం గమనార్హం. నిత్యం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుంటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పంటలను పరిశీలించిన ‘టీపీటీఎఫ్’



పంటను పరిశీలిస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్: పంటలు నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారమివ్వాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా శాఖ పిలుపు మేరకు మండలంలోని వేమునూర్ గ్రామంతో పాటు ఉత్తర తండా, రాయకుంట తండాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్, జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్, మండల అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

చిన్నగూడూరు: మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఇన్‌చార్జ్ ఏఈఓ మనోహర్, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు మూల మురళీధర్‌రెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు.

మత్స్యకారులు ఐక్యంగా ఉండాలి

నెహ్రూసెంటర్: ముదిరాజ్ మత్స్యకారులు ఐక్యమత్యంతో ఉంటూ వృత్తి రక్షణకు కదలాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నడిగడ్డ ముదిరాజ్‌భవన్‌లో శుక్రవారం ముదిరాజ్ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, రానున్న రోజుల్లో వృత్తి ప్రశ్నార్థకంగా మారకుండా ఎప్పటికప్పుడు వృత్తి పరిరక్షణకు చైతన్యం తీసుకు రావాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం దుర్గేష్, జిల్లా అధ్యక్షులు చిల్లం సహదేవ్, ప్రధాన కార్యదర్శి అనువాద సోమయ్య, అధికార ప్రతినిధి ఎడెల్లి యాకయ్య, పెద్ది సైదులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

అన్నదాతలకు అండగా ప్రభుత్వం



మహబూబాబాద్ రూరల్: ఆమనగల్‌లో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



గూడూరులో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ లింగారెడ్డి

జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ధాన్యం కొనుకోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. మహబూబాబాద్ రూరల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతన్నలకు అండగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఉందన్నారు.

– మహబూబాబాద్ రూరల్/కేసముద్రం/ గూడూరు/తొర్రూరు రూరల్/దంతాలపల్లి/ మరిపెడ రూరల్

క్రీడల్లో రాణించాలి

కేసముద్రం: ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భారత్ వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఆవరణంలో వేసవికాలం వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, పీఈటీ రాజేందర్, కోమటిపల్లి సర్పంచ్ నీలం యాకయ్య, కోచ్ సట్ల భిక్షం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు: పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని టీజీకేఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు గాదర బోయిన సంతోష్ కోరారు. గ్రామ పంచాయతీ కారోబార్, సిబ్బంది యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలపై శుక్రవారం డివిజన్ కేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం ఎంపీఓ గౌస్‌కు సమ్మె నోటీసును అందించారు. సమస్యలపై మే 5నుంచి నిరవధిక సమ్మె చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాగు రాజు, మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు మహేష్, రాంరెడ్డి, సధాకర్, యాకయ్య, వెంకటసాయిలు, సురేష్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంచంద్రునాయక్

మరిపెడ: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఇటీవల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రాంచంద్రు నాయక్ డిమాండ్ చేశాడు. ఈమేరకు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శుక్రవారం ధర్నా చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రాంచంద్రునాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్ష, ఆర్ సురేందర్‌రెడ్డి దయతో కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదువులు అనుభవించి, తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఘనుడు ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు, నేడు బీఆర్ఎస్‌లో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణంలో లంచాలు వసూలు చేసిన చరిత్ర రెడ్యానాయక్‌దే అన్నారు. నియోజకవర్గంలో చేస్తున్న నల్లబెల్లం, ఇసుక, పీడీఎస్ బియ్యం దందా ప్రజలకు తెలుసన్నారు. మియాపూర్‌లోని సర్వేనంబర్ 80లో 5ఎకరాల విలువైన భూమి ప్రభుత్వ పరంగా మీరు ఎన్ఓసీ సాధించి, రూ.250 కోట్లకు ఆ భూమిని అమ్ముకున్నది వాస్తవం కాదా అని ఆరోపించారు. అనంతరం మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్, మరిపెడ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు అంబటి వీరభద్రం, శ్రీనివాస్ యాదవ్, కరుణాకర్‌రెడ్డి, రమేష్, బట్టునాయక్, రవినాయక్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

నాణ్యమైన వైద్యం అందించాలి

దంతాలపల్లి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వ ఆస్పత్రిలో అనేక సౌకర్యాలు కలిపించిందన్నారు. వేసవిలో గ్రామాలకు తాగునీటి సమస్య లేకుండా రోజుకు రెండు సార్లు ట్యాంక్ ద్వారా నీరు అందివ్వాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఒలాద్రి ఉమా, రైతుసమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, తహసీల్దార్ శివాని, ఎంపీడీఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు వీఓఏలు వినతిపత్రం అందజేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

పాఠశాలలకు చిన్నారుల ప్రమోట్



డోర్నకల్: వేడుకల్లో చిన్నారులు..

డోర్నకల్: మండలంలోని బొడ్రాయితండా గ్రామ పంచాయతీ పరిధిలో బందంకొమ్ము తండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తయిన పిల్లలకు పాఠశాలలకు ప్రమోట్ చేస్తూ సర్పంచ్ తేజావత్ గమ్మిరాజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటరమణ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

మరిపెడ రూరల్: మండలం ఉమ్మడి తానంచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సర్పంచ్ శ్వేతముఖేష్ ఐదేళ్లు నిండిన పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు.

మరిపెడ: రూప్లాతండా అంగన్‌వాడీ కేంద్రంలో ప్రి స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సింధూర, వార్డు కౌన్సిలర్ కౌసల్యగణేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇన్‌చార్జ్‌ల నియామకం

నెల్లికుదురు: ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మండల సోషల్ మీడియా ఇన్‌చార్జులను నియమించినట్లు మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల ఇన్‌చార్జులుగా ఎడ్ల మహేష్, వంగాల ఈశ్వర్, బొమ్మెర అనిల్, జెల్ల ఉపేందర్, సురేష్‌రెడ్డిలను నియామకం చేసినట్లు తెలిపారు.

ఫసల్ బీమా పథకం అమలు చేయాలి

కురవి: రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

మరమ్మతులు

గార్ల: మిషన్ భగీరథ తాగునీటి సరఫరా రోజు విడిచి రోజు వస్తున్నందున గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ రక్షిత మంచినీటి పథకం పైప్‌లైన్, మోటార్లకు శుక్రవారం యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు.

‘కంటి వెలుగు’ ప్రారంభం

తొర్రూరు రూరల్: మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ అలివేలు, సబితారాణి, నాయకులు పాల్గొన్నారు.

టీజీకేఎస్‌యూ మండల అధ్యక్షుడిగా అశోక్

పెద్దవంగర: తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్ (టీజీకేఎస్‌యూ) సిబ్బంది మండల నూతన కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండలంలోని కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన కాసాని అశోక్‌ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సుమన్, ప్రధాన కార్యదర్శిగా దేవా, కోశాధికారిగా కల్యాణ్, సహాయ కార్యదర్శిగా రమేష్, నియమితులయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు: సీఐటీయూ అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీని శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంగళపల్లి నాగరాజు, గౌరవ అధ్యక్షుడిగా జమ్ముల శ్రీనివాస్, కార్యదర్శిగా దాసరి సైదులు, ఉపాధ్యక్షులుగా మహేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా పరుశరాములు, సతీష్, వీరస్వామి, గౌరవ సలహాదారులుగా చంద్రయ్య, అశోక్ లు ఎన్నికయ్యారు.

భరోసా సభకు తరలిరావాలి

మహబూబాబాద్ అర్బన్: మే 7న హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ భరోసా సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం వాల్‌పోస్టర్లను బీఎస్పీ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ విజయ్ కాంత్, అధ్యక్షుడు తేజావత్ అభినాయక్, జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రమాద బీమా కల్పించాలి

కేసముద్రం: హమాలీ, కూలీ కార్మికులకు లైసెన్స్‌ల తోపాటు, ప్రమాదబీమా ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు శివారపు శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినికి వినతిపత్రం అందజేశారు. వెంకన్న, రాజు, బాబు, బిచ్చ పాల్గొన్నారు.

రెండు రోజుల వ్యవధి

మహబూబాబాద్: 2023–24 సంవత్సరానికిగాను చెల్లించాల్సిన ఆస్తి పన్నులో ఐదుశాతం మినహాయింపు ఉందని, ఈనెల 30 వరకు ముగుస్తుందని కమిషనర్ టి.ప్రసన్నరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా చెల్లిస్తున్నందుకు ఐదు శాతం మినహాయింపును ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రూ.6.45లక్షల రికవరీకి ఆదేశం

బయ్యారం: మండలంలో నిర్వహించిన ఉపాధిహామీ పథకం పనుల్లో దుర్వినియోగం అయినట్లు సోషల్ ఆడిట్ బృందం గుర్తించిన రూ.6,45,858 సంబంధిత బాధ్యుల నుంచి రికవరీ చేయాలని ఏపీడీ దయాకర్ ఆదేశాలు జారీ చేశారు. బయ్యారంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం, శుక్రవారం పనులపై ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఎంపీడీఓ చలపతిరావు, ఏపీఓ మాధవి పాల్గొన్నారు.

వైద్యశిబిరం

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని మైత్రి మల్టి స్పెషాలిటీ ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం డాక్టర్ బాలునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యశిబిరంలో పాల్గొన్న యశోద ఆస్పత్రి వైద్యులు జితేందర్‌జైన్, సాగరి, రాజశేఖర్, శ్రీదేవిని గూడూరు జెడ్పీటీసీ గుగులోత్ సుచిత్రబాలునాయక్ శాలువాతో సత్కరించారు.

జీపీ కార్మికుల వేతనాలు పెంచాలి

పెద్దవంగర: గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం జీతాలు పెంచాలని టీజీకేఎస్ మండల అధ్యక్షుడు కాసాని అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శుక్రవారం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సుమన్, దేవా, కల్యాణ్, రమేష్, దేవేందర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురైన వీఓఏలు

గార్ల: 13 రోజులుగా సమ్మె చేస్తున్న ముగ్గురు వీఓఏలు శుక్రవారం ఎండ తీవ్రతకు సమ్మె శిబిరంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థకు గురైన వినోద, వెంకటలక్ష్మి, అరుణలను సీహెచ్‌సీకి తరలించి వైద్యసేవలు అందించారు.

వృద్ధ దంపతులను ఢీకొట్టిన టిప్పర్

మహబూబాబాద్ రూరల్: వృద్ధ దంపతులను టిప్పర్ ఢీకొట్టగా వారికి స్వల్ప గాయాలయ్యాయి. జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో శుక్రవారం ఓ వృద్ధ దంపతులు తమ టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వైపునకు వెళ్తున్నారు. వారి వెనుకాలే వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

రైతులను ఆదుకోవాలి

కురవి: అకాలవర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారు. నాయకులు రాజన్న, వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

తొర్రూరు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. విశ్వ హిందు పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం వీర హనుమాన్ శోభాయాత్ర ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కన్వీనర్ కొలుపుల శంకర్, వైద్యులు రాజేందర్‌రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

హెల్త్‌క్యాంపును వినియోగించుకోవాలి

నెహ్రూసెంటర్: జిల్లాలోని కార్మికులందరూ మే డేను పురస్కరించుకుని కార్మికశాఖ, కామన్‌సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెగా హెల్త్‌క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సహాయ కార్మికశాఖ అధికారి రమేష్ శుక్రవారం తెలిపారు. వివరాలకు 96760 65559 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

ఉపాధి పనుల సందర్శన

గంగారం: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు పూనెం ప్రభాకర్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జోగా రామయ్య డిమాండ్ చేశారు. మండలంలోని పందెం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలోనాయకులు శివకృష్ణ, సంజీవరావు, శ్రీకాంత్, నర్సయ్య, సందీప్, రాధా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

పెద్దవంగర: ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లే వారి సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, టీఏ యాకయ్య పాల్గొన్నారు.

ఇద్దరిపై దాడి.. కేసు నమోదు

దంతాలపల్లి: మండలం ఇద్దరిపై దాడి చేసిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన రైతు చిల్ల బాలరాజు పక్క చేను రైతుకు చెప్పకుండానే కంచె వేసేందుకు కనీలు పాతాడు. ఈ మేరకు పక్క చేను రైతు అయిన వల్లపు కొమురయ్య, ఆయన కుమారుడు రవి తమకు చెప్పకుండా కనీలు ఎలా పాతుతావని నిలదీశారు. ఈక్రమంలో బాలరాజు వారిద్దరిపై కర్రతో దాడి చేయగా గాయాలయ్యాయి. కాగా వల్లపు కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

తొర్రూరు: మండలంలోని కంఠాయపాలెం గ్రామ పరిధిలోని కస్నా తండా ఆకేరు వాగులో శుక్రవారం అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, జేసీబీలను పోలీసులు సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ బానోతు శంకర్, జేసీబీ డ్రైవర్ సంతోష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు.